ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 25.03.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఫోన్ ట్యాపింగ్ కుట్రపై సమగ్ర విచారణ జరిపించి , ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దోషులను శిక్షించాలని, తెలంగాణ కాంగ్రెస్ కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

2. లోక్ సభ తో పాటు , కొన్ని రాష్ట్రాల శాసనసభ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం పర్యావరణ హితమైన చర్యలు చేపట్టింది.

3. హైదరాబాద్ లోక్ సభ స్థానం నుంచి ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ , బిజెపి అభ్యర్థి మాధవీలతపై బిఆర్ఎస్ పార్టీ గడ్డం శ్రీనివాస్ ను పోటీకి నిలపనున్నట్లు ప్రకటించింది.

4. రంగుల పండగ హోళిని రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

**TPCC:**

ఫోన్ ట్యాపింగ్ కుట్రపై సమగ్ర విచారణ జరిపించి దోషులను శిక్షించాలని, ఇకపై ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎస్ఐబి మాజీ అధిపతి ప్రభాకరరావు వంటి వారికి లుకౌట్ నోటీసులు జారీ చేయడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. సస్పెండైన డీఎస్పీ ప్రణీత్ రావు ఆ శాఖలోని పెద్దల ప్రమేయంతో ఈ చర్యలకు పాల్పడడం పోలీస్ వ్యవస్థపై ప్రజలకున్న విశ్వాసానికి విఘాతం కలిగించడమేనని నిరంజన్ తెలిపారు.

**PN**

**ECI:**

లోక్ సభ, కొన్ని రాష్ట్రాల శాసనసభ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం పర్యావరణ

హితమైన చర్యలు చేపట్టింది. ఓటర్ల జాబితాలకు, ఇతర ఎన్నికల సామాగ్రికి పేపరు వాడకం తగ్గించాలని ఎన్నికల సంఘం, ఎన్నికల యంత్రాగానికి, రాజకీయ పక్షాలకు సూచనలు జారీ చేసింది. ఈ-బుక్స్, ఈ – డాక్యుమెంట్స్ ఎక్కువ వాడాలని రెండు వైపులా ముద్రణ చేపట్టాలని ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ కు ప్రాధాన్యం ఇవ్వాలని కోరింది. ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ ను పూర్తిగా నివారించాలని తెలిపింది. వ్యర్థాలను ఎప్పటికప్పుడు రవాణా చేయడానికి పర్యావరణహితమైన వాహనాలు ఏర్పాటు చేయాలని కోరింది.

**NSD**

**BRS:**

హైదరాబాద్ లోక్ సభ స్థానానికి బిఆర్ఎస్ తరుపున గడ్డం శ్రీనివాస్ పోటీ చేయనున్నట్లు ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు ప్రకటించారు. ఆ స్థానం నుంచి ఎంఐఎం అధినేత అసదుద్దిన్ ఓవైసీ, బిజెపి తరుపున మాధవీలత పేర్లను ఇప్పటికే ప్రకటించారు. శ్రీనివాస్ గోషామహల్ శాసనసభ స్థానాన్ని ఆశించగా, అప్పట్లో పార్టీ నంద కిషోర్ వ్యాస్ కు కేటాయించింది.

**PN**

**BJP:**

కాగా, వరంగల్ ఎస్సీ రిజర్వ్ స్థానం నుంచి ఆరూరీ రమేష్ కు బిజెపి టికెట్ కేటాయించింది. ఖమ్మం స్థానం నుంచి వినోద్ రావ్ తండ్రాను పోటీలో నిలుపుతోంది. వర్ధన్నపేట బిఆర్ఎస్ మాజీ శాసనసభ్యుడైన రమేష్ ఇటీవలి ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో ఓడిపోయారు. తర్వాత బిజెపిలో చేరారు. రాజకీయాలకు కొత్త అయిన వినోద్ రావ్ అమెరికాలో వ్యాపారవేత్తగా పనిచేశారు.

**PTC, WGL**

**POLL:**

తెలంగాణలో లోక్ సభ ఎన్నికల షెడ్యూలు ప్రకటించక ముందే రాజకీయ ప్రచారం ప్రారంభించాయి. నాల్గవ విడతలో ఏప్రిల్ 13న ఒకే రోజున 17 స్థానాల్లో పోలింగ్ జరగనుంది. ఈసారి కొత్తగా ఓటు వేసే వారు, మహిళా ఓటర్లు అభ్యర్థుల జయాపజయాల్లో తమ ప్రాధాన్యం చాటనున్నారు. పురుషుల కంటే మహిళలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి.

మొత్తం 3 కోట్ల 30 లక్షల మంది ఓటర్లు ఉండగా, మహిళలు కోటి 65 లక్షల మంది ఉన్నారు. తెలంగాణలో 19 వేల 356 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. రాష్ట్రంలో అత్యధికంగా మల్కాజ్ గిరి స్థానంలో సుమారు 35 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. అతి తక్కువ సంఖ్యలో మహబూబ్ నగర్ నియోజకవర్గంలో 14 లక్షల 23 వేల మంది ఓటర్లు ఉన్నారు.

**NSD**

**AP BJP:**

ఆంధ్రప్రదేశ్ లోని అరకు, అనకాపల్లి, రాజమహేంద్రవరం, నర్సాపురం, తిరుపతి, రాజంపేట స్థానాల్లో బిజెపి తన అభ్యర్థులను నిలుపుతుందని ఆ పార్టీ మీడియా సహాధిపతి సంజయ్ మయూఖ్ ఎక్స్ వేదికగా తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి రాజంపేట నుంచి, బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి రాజమహేంద్రవరం నుంచి, కొత్తపల్లి గీత అరకు స్థానం నుంచి, భూపతిరాజు శ్రీనివాస వర్మ నర్సాపురం పోటీ చేస్తారని తెలిపారు. తెలుగుదేశం నుంచి బిజెపిలో చేరిన సిఎం రమేష్ అనకాపల్లి నుంచి, వెలగపల్లి వర ప్రసాదరావు తిరుపతి నుంచి పోటీ చేస్తారని సంజయ్ పేర్కొన్నారు.

**DESK**

మల్లురవి

నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవి గెలుపు ఖాయమని శాసనసభ్యుడు డాక్టర్ రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థిత్వం ఖరారయ్యాక నియోజకవర్గం చేరుకున్న మల్లురవికి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతించారు. అనంతరం తమ నివాసానికి చేరుకొన్న రవిని ఎమ్మెల్యే , ఎంఎల్సీలు సన్మానించారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ... ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు దేశ ప్రజలకు అవసరం అన్నారు.

PTC, నాగర్‌కర్నూల్ జిల్లా

**HOLI:**

రంగుల పండగ హోళిని రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. వసంత రుతువు ఆగమనవేళ చెడుపై మంచి సాధించే విజయానికి ప్రతీకగా హోళి జరుపుకుంటారు. ప్రజలు రంగులు చల్లుకుంటూ, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండగ భారత సాంస్కృతిక వారసత్వ చిహ్నమని రాష్ట్రపతి తమ సందేశంలో తెలిపారు. తమ సంబంధాలను పటిష్ట పరుచుకుంటూ వసంత రుతువుకు స్వాగతం పలుకుతారని ఉప రాష్ట్రపతి తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలతో సహా రాష్ట్ర వ్యాప్తంగా హోళీ అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. చిన్నా, పెద్దా తారతమ్యం లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. సికింద్రాబాద్ మహంకాళి దేవాలయం, బేగంబజార్ చత్రీ వర్గం వారు సకుటుంబంగా తమ సంప్రాదాయ తీపి పదార్థాలను పంచుకున్నారు.

**NSD**

**విషాదం....**

హోలి పండగ పూట కుమురం భీం అసిఫాబాద్ జిల్లాల్లో స్నానం చేసేందుకు వార్ధా నదిలోకి దిగిన నలుగురు యువకులు గల్లంత య్యారు. కౌటాల మండలం తాటిపల్లి వద్ద ఘటన చోటు చేసుకుంది. నదిమాబాద్ కు చెందిన సంతోష్ , ప్రవీణ్, కమలాకర్, సాయి ల మృతదేహాలు లభ్యం అయ్యాయి.

పిటిసి, మంచిర్యాల

వేములవాడ

వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 27 నుంచి 31వ తేదీ వరకు ఐదు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈవో కృష్ణప్రసాద్, ప్రధాన అర్చకులు అప్పాల భీమశంకర్ శర్మలు తెలిపారు. ఐదు రోజుల పాటు ఆర్జిత సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. మహా శివరాత్రి మహోత్సవాలు ముగిసిన తర్వాత శివ కల్యాణోత్సవం నిర్వహించుకోవడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోందన్నారు. 28వ

తేదీన పార్వతీ  రాజ  రాజేశ్వర  స్వామి వారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా

జగిత్యాల

జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బ్రహ్మ పుష్కరిణిలో రెండవ రోజున శ్రీ లక్ష్మీ సమేత ఉగ్ర నారసింహునికి తెప్పోత్సవం , డోలోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మపుష్కరిణిలో స్వామికి ఐదు ప్రదక్షిణలు తెప్పోత్సవం నిర్వహించి అనంతరం డోలోత్సవం నిర్వహించారు. మహిళలు సంప్రదాయ పద్దతిలో స్వామి తెప్పోత్సవం ముందు కోలాటం నిర్వహించారు.

పిటిసి, జగిత్యాల

జాతర ఏర్పాట్లు

వరంగల్ జిల్లాలో గీసుకొండ మండలం కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతర ఈరోజు ప్రారంభమైంది. ఈ జాతరకు జిల్లా నుండి మాత్రమే కాక  ఇతర ప్రాంతాల నుండి కూడా భక్తులు విశేషంగా వస్తారు. అయితే ఈసారి జాతరలో రాజకీయ పార్టీల ప్రభలు కట్టకూడదనీ , సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉందని ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ పేర్కొన్నారు. జాతర శ్రీరామనవమి వరకు కొనసాగుతుందని , డీజేలకు కూడా అనుమతి లేదని అన్నారు.

పి టి సి, వరంగల్ జిల్లా

ఖేలో ఇండియా

తమిళనాడులో జరిగిన ఖేలో ఇండియా విలు విద్య పోటీల్లో , తెలంగాణ కామారెడ్డి జిల్లా దోమకొండకు చెందిన కదిరె సింధూజ ప్రతిభ చూపినట్లు కోచ్ ప్రతాప్ తెలిపారు. ఈనెల 23 , 24 తేదీల్లో జరిగిన పోటీల్లో ఇండియా సౌత్ జోనల్ ఓపెన్ అర్చరీ పోటీల్లో సింధూజ కాంస్య పతకంతో పాటు, 10 వేల రూపాయల నగదును గెలుచుకున్నట్లు చెప్పారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల

ప్రవేశాలు

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆర్సీవో గౌతం కుమార్ రెడ్డి , డీసీవో శ్రీనాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశానికి mjptbcwrjc-2024 వెబ్ సైట్లో దర ఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**BRS:** Bharat Rashtra Samithi (BRS) Party chief Chandrashekar Rao today nominated Gaddam Srinivas as candidate for the Hyderabad Lok Sabha seat against AIMIM chief Asaduddin Owaisi and Bharatiya Janata Party's (BJP) Madhavi Lata. BRS leader Gaddam Srinivas Yadav is known to be an arch rival of BJP MLA Raja Singh. Srinivas was an aspirant for the Goshamahal MLA constituency, however, the party gave ticket to Nand Kishore Vyas. ---PN/5

**WEATHER:** The maximum temperature is likely to rise by 2–3 degrees Celsius during the next 5 days, Meteorological Centre said today. In a daily weather report MET office said dry weather is likely to prevail in the State during the next seven days. Rain occurred at one or two places over Telangana during last 24 hours. The highest maximum temperature of 39.3 degrees Celsius was recorded at Adilabad yesterday, the report added.PN/6

**ECI:** The Election Commission is promoting environmentally sustainable elections during the ensuing Lok Sabha and assembly polls. The Commission has issued directions to election machinery and political parties to minimize use of paper for voter list and electoral materials. The poll body has emphasized on the use of eBooks and eDocuments and asked to ensure double-side printing and layout optimization. The directions have been issued to encourage electronic mode of communication during the ensuing polls. The Commission has asked the election machinery and political parties to avoid single-use plastic completely and ensure separate collection bins and proper signage during the Lok Sabha and assembly polls for eco-friendly elections. Ensuring adequate disposal facilities for each type of waste, promoting eco-friendly vehicles for transport as well as encouraging carpooling and public transport during the polls have also been highlighted by the poll panel. Directions have been given to the political parties to encourage renewable energy utilization for campaign events. ---NSD/

**EPFO:** The Employees Provident Fund Organisation (EPFO) has added 16.02 lakh net subscribers in the month of January this year. According to EPFO's provisional payroll data released yesterday, around 8.08 lakh new members have enrolled during January, 2024. In a statement, the Union Labour Ministry said, a noticeable aspect of the data is the dominance of the 18 to 25 year age group, constituting a significant over 56 percent of the total new members during the period. It indicates that the majority of individuals joining the organized workforce are youth, primarily first-time job seekers. The gender-wise analysis of payroll data unveils that out of 8.08 lakh new members, around 2.05 lakh are new female members.---NSD/9

**HOLI:** The festival of colours, Holi is being celebrated throughout the State today. The festival signifies the victory of good over evil and celebrates the arrival of spring season. On this day, people apply Gulal or colours on one another, exchange greetings, savour sweets, and seek the blessings of elders. President Droupadi Murmu and Vice President Jagdeep Dhankhar greeted the countrymen on the occasion of Holi. In a social media post, the President described Holi as the festival of harmony saying it is a living symbol of India's priceless cultural heritage. The Vice President said Holi serves as a poignant juncture for people to rejuvenate their bonds and welcome the advent of spring. People across the State, particularly in Hyderabad, were enthralled in celebrations by exchanging wishes and splashing colours on each other on the occasion of Holi, Near Mahakali temple in Secunderabad and Begum Bazaar Chatri, the community celebrations took centre stage with families beginning their day by preparing traditional sweets. In other parts of the city, bonfires were set with the revellers playing colours with friends and families. ---NSD/14

**BJP:** The Bharatiya Janata Party (BJP) has named Aruri Ramesh from the Warangal SC reserved seat as its candidate even as it picked up Vinod Rao Tandra from Khammam Parliament seat. Ramesh, a former BRS MLA from Wardhannapet joined the BJP after he was defeated in the Assembly elections at the hands of a Congress candidate. Vinod Rao Tandra is a new entrant into politics. He is a businessman with some work experience in the United States. ---PTC-WGL/6

**AP-BJP:** BJP National Media Co-Head Sanjay Mayukh, in a post on X said that the BJP will field its candidates in Araku (ST), Anakapalli, Rajamahendravaram, Narsapuram, Tirupati (SC) and Rajampet.Former Chief Minister of composite Andhra Pradesh Nallari Kiran Kumar Reddy will contest from Rajampet Lok Sabha seat, while State BJP president Daggubati Purandeswari will contest from Rajamahendravaram Lok Sabha seat. Similarly, Kothapalli Geeta will contest from Araku (ST) LS seat, while Bhupatiraju Srinivasa Varma will contest from

Narsapuram Lok Sabha seat. C.M. Ramesh, who switched loyalties from the Telugu Desam Party (TDP) to BJP soon after the 2019 elections, will contest from Anakapalli LS seat. Velagapalli Vara Prasad Rao, will contest from Tirupati LS seat. BJP Andhra Pradesh office-bearer Srinivasa Varma will contest from Narsapuram LS seat.---DESK/11

**<u>TPCC:</u>** Telangana Pradesh Congress Committee (TPCC) senior VicePresident Niranjan urged the State government to conduct a comprehensive inquiry into the alleged conspiracy of phone tapping and implement preventive measures to ensure severe punishment for the perpetrators of crime to deter from future occurrences. He expressed grave concern over the issuance of lookout notices against individuals, including SIB former Chief Prabhakar Rao. He said revelations made by suspended DSP Praneet Rao regarding on phone tapping by high-ranking SIB officials, erodes public trust in the police system. In a statement today, Niranjan emphasised that such incidents betray the fundamental trust citizen's place in law enforcement agencies. –PN/9

**<u>POLL:</u>** In Telangana, political parties have commenced campaigning even before the announcement of Lok Sabha election schedule. Polling will be held in the fourth phase on a single day in all 17 seats in the state. The women electors along with a considerable number of young and first time voters will determine the fate of candidates in the Lok Sabha election this time in Telangana. Telangana is one among the few states where women voters outnumber their male counterparts. A total 19 thousand 356 polling station locations have been set up in all 17 Constituencies that are going to polls in the fourth phase on May 13th. Malkajgiri Constituency with over 31 lakh electors is the largest constituency by the sie of electorate and with 14 lakh 23 thousand, Mahabubnagar is the smallest one.---NSD/10

**<u>HEADLINES</u>**

1. Pradesh Congress Committee (TPCC) senior Vice-President Niranjan urged State government to conduct a comprehensive inquiry into the alleged conspiracy of phone tapping.
2. The Election Commission is promoting environmentally sustainable elections during the ensuing Lok Sabha and assembly polls.
3. Bharat Rashtra Samithi (BRS) Party nominates Gaddam Srinivas as candidate for the Hyderabad Lok Sabha seat against AIMIM chief Asaduddin Owaisi and Bharatiya Janata Party's (BJP) Madhavi Lata.
4. The festival of colours, Holi is being celebrated throughout the State today.

**<u>ORDER:</u>**

TPCC --- ECI --- BRS --- BJP --- POLL

**<u>BREAK</u>**

EPFO --- HOLI --- WEATHER --- AP-BJP --- OTHER ITEMS IF ANY…….